
ప్రజాశక్తి

ఆదివారం 7 సెప్టెంబర్ 2025

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





ఆక్వా రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల 9 తేదిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు కోసం నెల్లూరు లోజరిగే ప్రదర్శనను, 11 తేదిన గురువారందయం 10 గంటలకువిజయవాడ లో జరిగే ఆక్వారైతుల సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపు నిచ్చింది. శనివారంఏ పీ రైతుసంఘం జిల్లా సమావేశం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు అధ్యక్షతన నిర్వహించారుఈయన మాట్లాడుతూ ధాన్యం రైతులు ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పై మండల రైతు సంఘాల మహాసభల పై చర్చించామన్నారు. వరి రైతులు పండించిన కొన్ని ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధరకు కూడా అమ్ముకోలేక పోతున్నారని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ఇవ్వడం లేదన్నారు. ఫలితంగా రైతులు పుట్టి 4000 ల నుండి 6000 లు తగ్గించి అమ్ముకొంటూ తీవ్రంగా నష్టపోతున్నారన్నారు.రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు వెంకట కష్ణయ్య గోపసాని రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు చంద్ర రాజగోపాల్ లక్కు ప్రసాద్ మూలాం రమేష్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ఆరోగ్యాంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యం

యూనివర్సల్ హెల్త్ పాలసీ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అభివృద్ధి చెందిన దేశాలకే పరిమితమైన మెరుగైన వైద్య పాలసీని కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి తీసుకురావడం శుభపరిణామని టిడిపి వైద్య విభాగం అధ్యక్షులు, ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ ఛైర్మన్.డాక్టర్ జెడ్ శివప్రసాద్ అన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు,2493 ఆసుపత్రుల్లో, 31 సూపర్ స్పెషలిటీ విభాగాల్లో నిర్ధారించే 3257 రకాల చికిత్సలు యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారన్నారు. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ 25 లక్షల వరకు ఉచిత వైద్యం అందించడమే యూనివర్సల్ హెల్త్ పాలసీ లక్ష్యం.కూటమి ప్రభుత్వం తీసుకొస్తుందన్నారు. హైబ్రిడ్ మోడ్ లో బీమా సంస్థల ద్వారా నగదు రహిత వైద్య సేవలను రాష్ట్ర ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమవుతోందన్నారు. రానున్న దశాబ్దకాలంలో రాష్ట్ర, దేశవ్యాప్తంగా అనేక అంటువ్యాధులు, జబ్బులు గణనీయంగా పెరిగే అవకాశాన్ని దృష్టిలో పెట్టుకొని ముందు చూపుతో చంద్రబాబు ఈ పాలసీకి శ్రీకారం చుట్టారన్నారు. .ఊబకాయం, మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి ఊహించని అనారోగ్యసమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు యీ పాలసీ ను అందుబాటులో తేవడం హర్షణీయం.అన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యరక్షణ అంశంలో చంద్రబాబు రాజీ పడరు. వారి చారిత్రాత్మక నిర్ణయంతో రాష్ట్రంలో కొత్త వెలుగులు చూడబోతున్నామన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా రాష్ట్రంలోని చిట్టచివరి ఇంటికి సైతం ఆరోగ్య ధీమా, భీమా అందనుందన్నారు.



మాట్లాడుతున్న జెడ్ శివప్రసాద్

రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాంక్షించి, ఏడాదికి రూ.641.07 కోట్ల ఆర్థిక భారం ను కూటమి ప్రభుత్వం భరించ నుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 వైద్య కళాశాల ఏర్పాటుకు రూ 8480 కోట్ల అంచనాతో నివేదిక ఇస్తే, 4948 కోట్ల నాబార్డు, సీఎస్ఎస్, కేంద్ర ప్రత్యేక నిధులను పొంది. 1451 కోట్లు మాత్రమే ఖర్చు చేసి 25% పనులు చేయకుండా వైసిపి చేతులెత్తేసిందన్నారు.

నేడు వైద్య శిబిరం

ప్రజాశక్తి-నెల్లూరు : జిల్లాలో మదుమేహం, రక్తపోటు వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నేడు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పిపిసి వైద్యుల సహకారంతో వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ కేంద్ర నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వైద్యులు పరీక్షలు నిర్వహించి కేవలం రూ.250 లకు రెండు నెలలకు సరిపడా మందులు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆరు పిలుపు నిచ్చారు.

కేబుల్స్‌ను తొలగించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : ఈ నెల చివరి నాటికి విద్యుత్తు పోల్స్‌పై ఉన్న అనధికార కేబుల్స్‌ను తక్షణమే తొలగించాలని సబ్ డివిజన్ స్థాయి అధికారులకు, సిబ్బందికి ఎస్ఈ వి.విజయన్ సూచనలు చేశారు. శనివారం నగరంలోని రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్, మిలినియం సబ్‌స్టేషన్ అధికారులతో, సిబ్బందితో సమగ్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు డివిజన్ స్థాయి సమావేశాలు నిర్వహించేవారమని, అయితే ప్రప్రథమంగా క్షేత్ర స్తాయిలో సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశకాలకు అనుగుణంగా భవిష్యత్ సవాళ్లను సమగ్రంగా, వినియోగదారులకు మరింత సమర్థవంతమైన సేవలు అందించేందుకు ప్రత్యేక దష్టి కేంద్రీకరించాలన్నారు. టౌన్ ఏఈ ఎం.శ్రీధర్, డిప్యూటీ ఏఈ సునీల్‌కుమార్, కిరణ్, అసిస్టెంట్ ఇంజనీర్లు విజయ్, కష్ణవేణి, మునిశేఖర్, సురేష్, గోపాలకష్ణ, నస్రుల్లా,రమణ, లక్ష్మీబాయి ఉన్నారు.

నిరంతరాయంగా 'యూరియా' సరఫరా

జిల్లాలో 2,471 మెట్రిక్ టన్నులు నిల్వ - కలెక్టర్ ఆనంద్ వెల్లడి

ప్రజాశక్తి-నెల్లూరు

రైతుల అవసరాలను దష్టిలో ఉంచుకుని నిరంత రాయంగా యూరియాను సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ ఆనంద్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 2471 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉన్నట్లు పేర్కొన్నారు. రాబోయే 10 రోజుల్లో మరో 500 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రానున్నట్లు చెప్పారు. రైతులు తప్పనిసరిగా తమ వేలిముద్రలు నమోదు చేసుకుని ఆధార్ అధీకత విధానం ద్వారా యూరియా కొనుగోలు చేయాలని సూచించారు. రైతుల తగిన మోతాదు మేరకు మాత్రమే యూరియాను వినియోగించాలని, అధికంగా ఎరువులను వినియోగిస్తే చీడ పీడల ఉదతి పెరిగే అవకాశం ఉన్నందున నిర్దేశించిన మోతాదులోనే యూరియాను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఎలాంటి అంతరాయము కలగకుండా రైతు సేవా కేంద్రాల్లో యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. యూరియా సరఫరాలో ఇబ్బందులు వున్నట్లయితే టోల్ ఫ్రీ నెంబరు 8331057285లో సంప్రదించాలన్నారు.

కరేడులో భూములు ఇవ్వం..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు లోని సబ్ కలెక్టర్ ఆఫీస్ లో గిరిజనుల సమస్యలపై సబ్ కలెక్టర్ శ్రీ హిమవంశీ నేతృత్వంలో శనివారం గ్రీవెన్స్ జరిగింది. ఈ గ్రీవెన్స్‌లో ఉలవపాడు, గుడ్లూరు మండలాలలో యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎపి గిరిజన సంఘం,రైతు కూలీ సంఘం, సిపిఎం, గిరిజనుల చైతన్య వేదిక నాయకులు జీవీబీ కుమార్, ఆర్. మోహన్, వీసం.విజయ్,జీ. వెంకటేశ్వర్లు, మల్లవరపు. లలిత,కత్తి. మహేశ్వరీ, కత్తి. బాలకోటయ్య, మాణికల. సుజాత తదితరులు మాట్లాడారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా, ఎన్ని అర్జీలిచ్చినా గిరిజనుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ సేకరణ పేరుతో ప్రభుత్వం వారు కరేడు లోని మొత్తం భూమి ని ఇండో సోల్ కంపేని ఇవ్వడాన్ని వ్యతిరేకించారు. భూమిపోతే గిరిజనుల జీవన విధానం ధ్వంసం అవుతుందన్నారు.సర్వేల పేరుతో అధికారులు, ఇండోసాల్ కంపేని ప్రతినిధులు గిరిజనులపై చేసే ఒత్తిడి తక్షణమే అపాలని కోరారు. కరేడు రామకష్ణాపురం, ఇందిరానగర్ కాలనీ, ఆకు తోటసంఘం, బాలకోటయ్య సంఘం గిరిజనులు, గుడ్లూరు గిరిజనులు, గిరిజన నాయకులు నాంచార్ల,సి. హెచ్. దుర్గా ప్రసాద్, కత్తి. సుజాత, పొట్లూరి. రవి తోపాటు 70 మంది గిరిజనులు హాజరయ్యారు.ఈ సమస్యలను నోట్ చేసుకొని పరిష్కారం చేస్తానని, కరేడు లో మీరు భూములు ఇవ్వమంటే మీ జోలికి ఎవరు రారు అని సబ్ కలెక్టర్ హిమ వంశీ సమాధానం ఇచ్చారు.



సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

'రైతుల పక్షాన పోరాడుతాం'..!

9న రాష్ట్ర వ్యాపిత ఉద్యమం - మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

ఎరువుల బ్యాంక్ మార్కెట్, గిట్టుబాటు ధరలపై రైతుల తరపున పోరాటం చేస్తామని, ఈ నెల 9న రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు , మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆపార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన "ఎరువుల బ్లాక్ మార్కెట్, గిట్టుబాటు ధరపై అన్నదాతల పోరు – రైతన్నలకు బాసటగా వైయస్సార్సీపీ" కార్యక్రమ పోస్టర్ ను మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , నెల్లూరు రూరల్ ఇన్‌ఛార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, వైసిపి నాయకులతో కలిసి ఆవిష్కరించారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో మాజీ ముఖ్య మంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు, ఈ నెల 9వ తేదీన అన్నదాత పోరు కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నాం అన్నారు. నెల్లూరు జిల్లాలోని అన్ని ఆర్‌డిఒ కార్యాలయాల ఎదుట రైతులతో కలిసి నిరసన తెలియజేసి, రైతుల పక్షాన అధికారులకు వినతి పత్రం అందజేస్తామన్నారు.

అక్రమ కేసులు ఎత్తేయాలి

ప్రజాశక్తి -ఉలవపాడు : కరేడు రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని రైతు ఉద్యమ నాయకులు మిరియం శ్రీనివాసులు తెలిపారు. ఇండో సోలార్ పరిశ్రమ వారు బలవంతంగా భూములు లాక్కోవాలని ప్రయత్నం చేస్తే రైతులు ముక్తకంఠంతో వ్యతిరేకించిన సందర్భంగా తట్టుకోలేని పరిశ్రమల వారు యూట్యూబ్ ఛానల్ పేరుతో గ్రామంలో రైతుల మధ్య గొడవలు సృష్టిస్తూ వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. 30 యాక్ట్ అమలులో ఉండగా మీరు ఎలా గ్రామంలోకి వచ్చారని ప్రశ్నించిన రైతులపై అక్రమంగా కేసులు బనాయించి భయపెట్టాలని చూడటం కుదరదని, ఎట్టి పరిస్థితులలో కేసులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. 30యాక్ట్ అమల్లో ఉండగా గ్రామంలో ప్రవేశించిన వ్యక్తులపై వెంటనే కేసు నమోదు చేయాలని శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మా గ్రామంలో ఊరగుంటమ్మ గుడి వద్ద కూర్చొని గొడవలు సృష్టిస్తున్న వ్యక్తులపై ఇంతవరకు పోలీసు వారు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

పాల ఉత్పత్తిదారుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి -గుడ్లూరు : గుడ్లూరు మండలంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు బలోపేతం కావాలని ఎబిఎన్ చిన్నబాబు అన్నారు గుడ్లూరు లోని రైతు ఉత్పత్తిదారుల సంఘం భవనములో బ్రహ్మనాయుడు అధ్యక్షతన రైతులతో శనివారం జరిగింది. పదిమంది సభ్యులతో కూడిన రైతు సంఘాలు ఆరు నెలలపాటు పొదుపు చేసుకుంటే సంఘాల అభివద్ధి కోసం తక్కువ వడ్డీతో రుణాలు మంజూరు చేయనున్నట్లు ఏపీఎం అన్నారు సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయటం జరుగు ఉందన్నారు మండలంలో యూరియా కొరత పట్టి పీడిస్తుందని రైతులు అధికారుల దష్టికి తీసుకువచ్చారు, రైతు ఉత్పత్తిదారుల సంఘం అధికారులు అనీలు సిసి వెంకటస్వామి రైతు నాయకులు ఉమ్మనేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మంచినీటి ట్యాంకును శుభ్రం చేయాలి


ప్రజాశక్తి -గుడ్లూరు : భారీ మంచినీటి పథకం ద్వారా గుడ్లూరుకు సరఫరా అవుతున్న తాగునీరు రంగు మారి పచ్చగా సరఫరా అవుతుందని, రక్షిత నీటిలో ఎక్కువ శాతం పాచి నీళ్ల కుళాయిల ద్వారా వస్తున్నాయని గుడ్లూరు కు చెందిన పలువురు మహిళలు తెలిపారు. రక్షిత నీటి పథకానికి అమర్చిన వాటర్ ట్యాంకు లో పాచి పేరుకుపోవడంతో తాగునీరు కలుషితమై సరఫరా అవుతున్నాయని దామ కష్ణయ్య అనే వ్యక్తి తెలిపారు. ఈ నీరు వినియోగం వల్ల దురద వస్తుందని గుడ్లూరు లోని బీసీ కాలనీకి చెందిన మహిళలు తెలిపారు వాటర్ ట్యాంకులు పేరుకుపోయిన పాచిని వెంటనే తొలగించి బ్లీచింగ్ వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు

6 కేజీల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-నెల్లూరు సంక్షేమం : :6 కేజీల గంజాయిని అక్రమ రవాణా చేస్తున్న నిందితులను నెల్లూరు రైల్వే స్టేషన్లో రైల్వే పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్ఆర్పి జి. మురళీధర్ మాట్లాడుతూ నెల్లూరులో పట్టుబడ్డ నిందితుడు కె. వెంకటేష్ కోలార్, బెంగళూరు వాసిగా గుర్తించారు. నెల్లూరు స్టేషన్లో టాటా– ఎర్నాకులం ఎక్స్ప్రెస్ లో ప్రయాణిస్తుండగా అనుమానాస్పద స్థితిలో పట్టుకున్నామని చెప్పారు. వారి వద్ద ఉన్న బ్యాగులను రైల్వే ఎడిఈఎన్ నెల్లూరు గెజిటెడ్ అధికారి, మధ్యవర్తుల సమక్షంలో తనిఖీలు చేశామన్నారు. వారి వద్ద నుండి 6 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటి విలువ సుమారుగా లక్ష రూపాయలు అంచనా వేయబడింది అని చెప్పారు. వారి వద్ద నుండి మొబైల్ ఫోన్లు, ఆధార్ కార్డులు, రైలు టికెట్లు స్వాధీనం చేసుకున్నా మన్నారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. సిబ్బందినీ జి. మురళీధర్ అభినందించారు.

పార్కులో పరిశీలన

నెల్లూరు కార్పొరేషన్ : నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా మాగుంట లేఔట్ ప్రాంతంలోని సైన్స్ పార్క్ స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని భవన నిర్మాణాలను తనిఖీ చేసి అనుమతులను పరిశీలించారు.అనంతరం గోమతి నగర్ ప్రాంతంలో, ఖాళీ స్థలం లో ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులను,నూతనంగా నిర్మిస్తున్న భవనాల నిర్మాణాలను పరిశీలించారు. నిర్మాణాలకు సంబం ధించిన అనుమతులను తనిఖీ చేశారు. పట్టణ ప్రణాళిక విభాగం అనుమతులు మేరకు మాత్రమే నిర్మాణాలను చేపట్టాలని సూచించారు. రామ్మూర్తి నగర్ ప్రాంతంలోని రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటున్న ప్రజలతో మాట్లాడారు.



నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో వ్యర్థాల తరలింపు ప్రక్రియలో ప్రధాన సమస్యగా మారిన భారీ చెట్ల కొమ్మల తరలింపును సులభతరం చేసేందుకు పారిశుధ్య కార్మికులకు వుడ్ చిప్పర్ మెషిన్ ను అందుబాటులోకి తెచ్చామని కమిషనర్ వై.ఓ నందన్ తెలిపారు.

యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్

జిల్లా నూతన కమిటీ ఎన్నిక



ప్రజాశక్తి-నెల్లూరు : ఎసిఎస్ఆర్ ప్రభుత్వ వైద్యశాల, మెడికల్ కళాశాలలో యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ యూనియన్ మహాసభల అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ గౌరవాధ్యక్షులుగా నరమల సతీష్ కుమార్ , గౌరవ సలహ దారులుగా కమ్మటి శ్రీనివాసులు, అధ్యక్షుడు గా వురూజ్ , కార్యదర్శి గా సందానీ భాష , అసోసియేట్ ప్రెసిడెంట్ లు గా ప్రసన్న కుమార్,పార్ధ సారధి, కార్య నిర్వాహక కార్యదర్శి లు గా టి.శ్రీనివాస రావు , రవీంద్ర రాజు, కోశాధికారి గా గౌడ భాస్కర్, ఉపాధ్యక్షులు లుగా రాజ్‌కుమార్ , రవి వందన్, పందళ కామాక్షయ్య, సహాయ కార్యదర్శులు గా రీటా, తిరుపతి, షేక్ జబ్బార్, కార్యవర్గ సభ్యులు గా కుమార్, అనీష్, అస్లాం, వెంకటేశ్వర్లు, సునీతమ్మ, సావిత్రి,తిరుమలేష్ ,బ్రహ్మదేవి వెంకటరత్నం ఎన్నికైనట్లు ప్రకటించారు. ముఖ్య అతిథి గా విచేసిన రాష్ట్ర కార్యదర్శి తాళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పే రివిజన్ కమిషన్‌ను ప్రభుత్వం తక్షణమే ఏర్పాటు చేయాలన్నారు. మధ్యంతర కరువు భృతి, పెండింగ్ కరువు భృతి, సరెండర్ లీవులకు సంబంధించిన మొత్తం చెల్లింపులు నిర్వహించాలన్నారు.పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలన్నారు. పారిశుధ్యం, భద్రత, వంటి సేవలందించేవారికి కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలన్నారు. జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఉద్యోగ విరమణ చేసిన కమ్మటి శ్రీనివాసులు ప్రముఖ కవి మోపోరు పెంచల నరసింహంను సన్మానించారు.

బివి రమణ సేవలు ప్రశంసనీయం

నేడు ఉద్యోగ విరమణ సన్మాన సభ

ప్రజాశక్తి - కందుకూరు : బల్లిపల్లి వెంకటరమణ. వత్తి రీత్యా ఉపాధ్యాయుడే అయినప్పటికీ స్వామి వివేకానంద, మహాత్మా గాంధీ, మదర్ థెరిసా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే వంటి వారి జీవితాలను ఆదర్శంగా తీసుకున్నారు. తన కొచ్చిన కొద్దిపాటి సంపాదనలో కొంత సేవా కార్యక్రమాలకు వినియోగిస్తూ బివి రమణ అందరి చేత శభాష్ అనిపించుకుంటున్నాడు. 2011లో "అమ్మ వెల్ఫేర్ సొసైటీ" అనే స్వచ్ఛంద సంస్థను ప్రారంభించి తన సేవా కార్యక్రమాలను మరింత ముమ్మరం చేశారు. పాఠశాలకు రాని పిల్లలను గుర్తించి బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాలలలో చేర్పించడంతో పాటు విద్యలో వెనుకబడి ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రత్యేక తరగతులు నిర్వహించేవారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం తదితర నగరాలలో మురికివాడలలోని వయోజనులు దాదాపు 50 వేల మందికి విశాఖ అక్షర జ్యోతి తరపున విద్యా దానం కార్యక్రమంలో పాల్గొని వాటి స్ఫూర్తిగా తన ప్రాంతాల్లో సేవలను విస్తతం చేశారు. జన్మభూమి, నీరు – చెట్టు, స్వచ్ఛభారత్ తదితర ప్రభుత్వ సామాజిక కార్యక్రమాలను సైతం చేపట్టి విజయవంతంగా నిర్వహించారు. తద్వారా ఎన్నో ప్రతిష్టాత్మక నంది అవార్డులతో పాటు ఎన్టీఆర్ స్మారక పురస్కారం, ఇందిరా ప్రియదర్శిని నేషనల్ అవార్డు, మదర్ థెరిసా అవార్డు, నేషనల్ బెస్ట్ సర్వీస్, ఘంటసాల పురస్కారం, సేవా తపస్వి, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు, జాతీయ స్థాయి సేవారత్న ఇలా అనేక ప్రతిభా పురస్కారాలను ఎంతోమంది ప్రముఖులచే అందుకున్నారు. 1995 డిఎస్సీలో ఉద్యోగం సాధించి అనంతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదేళ్ల పాటు విధులు నిర్వర్తించారు. అనంతరం మక్కెనవారిపాలెం, గన్నవరం, పలుకూరు, శాఖవరం, పోకూరు ఉన్నత పాఠశాలలో ఎంతో మంది విద్యార్థినీ, విద్యార్థులకు నైతిక విలువలతో పాటు యోగ, ధ్యానం, క్రమశిక్షణతో కూడిన విద్యాబుద్ధులు నేర్పించి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దిన ఘనత బి.వి.రమణ కే దక్కుతుంది. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా విద్యార్థులతోపాటు పాటు తోటి తన సహుపాధ్యాయులు, సిబ్బంది బివి రమణ సేవలను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. అగస్టు నెల31న ఉద్యోగ విరమణ చేసిన బివి రమణ సన్మాన నేడు కందుకూరులో పెద్ద ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు.



సిఎం చంద్రబాబు నుంచి అవార్డు అందుకుంటున్న బివి రమణ



ఎద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న బివి రమణ

ఉపాధ్యాయులకు సన్మానం

ప్రజాశక్తి - లింగసముద్రం : లింగసముద్రంలోని విద్యా వనరులు కేంద్రంలో శనివారం మండలంలోని 15 మంది సీనియర్ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించారు.ఉ పాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలంలో పనిచేయుచున్న సీనియర్ ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు ప్రకారము 15 మందిని ఎంపిక చేసి వారిని మండల విద్యాశాఖ తరపున సన్మానించి మెమొంటు అందజేశారు. తహసిల్దార్ కోటేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయులు అనేవారు చాలా ఉన్నతమైన విలువలు కలిగి ఉండాలన్నారు. మండల అభివద్ధి అధికారి కట్టా శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఉన్నత విలువలతో విద్యార్థులు విద్య నేర్పినప్పుడే విద్యార్థుల్లోని నైపుణ్యం బయటికి వస్తుందన్నారు. ఎంఈఓలు కనపర్తి మాల్యాద్రి,శివకుమార్ లింగసముద్రం హైస్కూల్ ప్రధానో పాధ్యాయులు ఉమ్మడిశెట్టి మాధవరావు ఉన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్నదృశ్యం

సరైన చికిత్సతో కేన్సర్ నివారణ


ప్రజాశక్తి-నెల్లూరు : కేన్సర్ అంటే ఎక్కువ శాతం భయాందోళనలకు గురిచేస్తుంది.అయితే నేడు వైద్య శాస్త్రంలో విప్లవాత్మక మార్పులు, సాంకేతికత విధానాలతో క్యాన్సర్ ను సమర్థవంతంగా ఎదుర్కొవచ్చని మెడికవర్ ప్రముఖ వైద్యులు డాక్టరు ఆర్.రామేష్‌బాబు పేర్కొన్నారు. శనివారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ముందస్తు గుర్తింపు, సరైన చికిత్స విధానం ద్వారా కేన్సర్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చున్నారు. శరీరంలోని కణాలు సాధారణంగా క్రమపద్ధతిలో పెరిగి విభజన చెందు తాయన్నారు. కొన్నిసార్లు ఈ క్రమం తప్పి, కణాలు అనియంత్రితంగా పెరిగి ఒక ముద్దగా ఏర్పడతాయన్నారు. ఈ ముద్దలనే వైద్యబాషలో కణితి (ట్యూమర్) అంటారన్నారు. ఇవి రెండు రకాలుగా ఉంటాయని, నిరపాయకర కణితులని, ఇవి నెమ్మదిగా పెరిగి, చుట్టుపక్కల కణజాలాలకు వ్యాపించవన్నారు. శస్త్రచికిత్స ద్వారా వీటిని సులభంగా తొలగించవచ్చని, ఇవి సాధారణంగా ప్రాణాపాయం కలిగించవన్నారు. అందువల్ల ముందస్తుగా గుర్తించి చికిత్స తీసుకోవాలన్నారు.

ప్రత్యేక గ్రీవెన్స్‌కు విశేష స్పందన

సమస్యలపై అర్జీలు సమర్పించిన గిరిజనులు

ప్రజాశక్తి-నెల్లూరు

గిరిజనుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నెల్లూరు ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదికకార్యక్రమానికి విశేష స్పందన లభించింది.కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు శనివారం కందుకూరు సబ్ కలెక్టర్, నెల్లూరు, కావలి, ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయాల్లో ప్రత్యేకంగా గిరిజన సమస్యలపై అధికారులు అర్జీలు స్వీకరించారు. నెల్లూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆర్డిఓ అనూష గిరిజనుల నుంచి అర్జీలు స్వీకరించారు. పెద్ద సంఖ్యలో గిరిజనులు విచ్చేసి ఇళ్ల స్థలాలు, ఇల్లు, ఆధార్ కార్డులు, భూ సంబంధిత సమస్యలపై తమ అర్జీలు అందజేశారు.గిరిజనులు అందజేసిన అర్జీలను పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ అనూష స్పష్టం చేశారు.కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలోని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి గిరిజనులు భారీ స్థాయిలో తరలివచ్చారు. శనివారం ఉదయం మనుబోలు, పొదలకూరు, రాపూరు, సైదాపురం, కోవూరు, ముత్తుకూరు, రూరల్, నగర పరిసర ప్రాంతాల నుంచి గిరిజనులు భారీ స్థాయిలో వెన్నెల కంటి రాఘవయ్య భవనం వద్దకు చేరుకున్నారు. అనంతరం యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య ఆధ్వర్యంలో గిరిజనులు ప్రదర్శనగా జిల్లా అధికారులు నగరంలోని ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి చేరుకున్నారు. గిరిజనులు తమ నివాస ప్రాంతాలల్లో ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తీరువీధి సతీష్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి యల్లంపల్లి రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ఉష, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కోవూరు కష్ణయ్య,జిల్లా నాయకులు పొట్టేల నాగరాజు ఉన్నారు.



సీతారామ్ ఏచూరికి నివాళి

ప్రజాశక్తి - ఉలవపాడు : సిపిఎం పూర్వ కార్యదర్శి సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని సభ సిపిఎం ఉలవపాడు మండల కమిటీ పరిధిలోని కరేడు రామకష్ణా పురం శాఖ ఆధ్వర్యంలో సీతారామ్ ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జి వెంకటేశ్వర్లు, జీవీబీ కుమార్ మాట్లాడారు. ఏచూరి అట్టడుగు వర్గాల విముక్తి కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. ఆయన పోరాట స్ఫూర్తి తో ఇండోసోల్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం ఉలవపాడు మండల నాయకులు పొట్లూరి. రవి, కత్తి. సుజాత, వీసం. విజయ్, మల్లవరపు. లలిత,మానికల. కొండయ్య, కత్తి. సుబ్బారావు,సీఐటీయూ నాయకులు మిట్టనొసల. సుభాను తదితరులు పాల్గొన్నారు



ఎంఎల్ఏను కలిసిన రాంబాబు

ప్రజాశక్తి-కందుకూరు : రాష్ట్రంలో ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన కందుకూరు నియోజ కవర్గానికి చెందిన పోకూరి రాంబాబు ఎంఎల్ఏ ఇంటూరి నాగేశ్వరరావుని శనివారం మర్యాద పూర్వకంగా కలిసి కతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ పోకూరి రాంబాబుకి కొత్త బాధ్యతలపై అభినందనలు తెలుపుతూ డైరెక్టర్‌గా మంచి పేరు తెచ్చుకొని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. పోకూరి రాంబాబు మాట్లాడుతూ, తనకు డైరెక్టరుగా అవకాశం కల్పించడంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పళ్లా శ్రీనివాసరావుకి, ప్రభుత్వ విప్ డా. కంచర్ల శ్రీకాంత్‌కి, ఎపి ఎడ్యుకేషన్ కార్పోరేషన్ చైర్మన్ కుప్పం రాజశేఖర్‌కి, కందుకూరు నియోజకవర్గ టిడిపి నాయకులకు కృతజ్ఞతుల తెలిపారు.

ఈశ్వరమ్మకు అవార్డు ప్రదానం

కందుకూరు : ఉపాధ్యాయురాలు జి. ఈశ్వరమ్మ సేవలకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక చేసింది. ఈ మేరకు శుక్రవారం రాత్రి విజయవాడలోని ఏ వన్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. ఆమె పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యురాలుగా జి.ఈశ్వరమ్మ పనిచేస్తున్నారు. ప్రకాశం జిల్లా నుంచి ఎంపికైన నలుగురిలో ఆమె ఒకరు. మొదట వలేటివారిపాలెం మండలం అంకభూపాలపురం ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ టీచర్ గా ఈశ్వరమ్మ ఉపాధ్యాయ ప్రస్థానం ప్రారంభం అయింది. అక్కడ నుంచి కందుకూరు తో పాటు చుట్టూ పక్కల గ్రామాల్లో పిల్లల కు విద్య బుద్దులు నేర్పించారు.ఈ ఈశ్వరమ్మ కుటుంబ సభ్యులు, తోటి ఉపాధ్యాయులు ఆమెకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.



అవార్డు అందుకుంటున్న జి ఈశ్వరమ్మ

భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరి

నెల్లూరు కార్పొరేషన్ : పట్టణ ప్రణాళిక విభాగం నిర్మాణ అనుమతులు అతిక్రమించి నిర్మిస్తున్న భవనాలను గుర్తించి ఛార్జ్ షీట్లు దాఖలు చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులను ఆదేశించారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం వారాంతపు సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు.

కావలి ఆర్‌టిఒగా మురళీధర్ బాధ్యతలు



ప్రజాశక్తి-కావలి : కావలి ఆర్‌టిఒగా పి.మురళీధర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. కావలి ఆర్‌టిఒగా పనిచేస్తున్న వై.సుధాకర్ రెడ్డి ఉద్యోగ విరమణ చేయగా, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్న సుందర్ రావు ఇన్‌ఛార్జిగా ఉన్నారు. మచిలీపట్నం డిటిఒగా ఉన్న మురళీధర్ ఓ.డి.పై కావలి ఆర్‌టిఒగా విధులు చేపట్టారు. ఆర్‌టిఒ మురళీధర్‌ను సుందర్‌రావు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు కరుణాకర్, లక్ష్మీశ్రీ, సిబ్బంది ఘనంగా స్వాగతించారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పించాలి



ప్రజాశక్తి-అనంతసాగరం : మండలం కామిరెడ్డిపాడు గ్రామ సచివాలయాన్ని ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ శనివారం సందర్శించారు. ఆయన సచివాలయ సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ తప్పనిసరిగా కార్యాలయ వేళలు పాటించాలని సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్ గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని సచివాలయ సిబ్బంది అందరూ ప్రతి శుక్రవారం తప్పకుండా నిర్వహించాలన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి తప్పనిసరిగా పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ, గ్రీన్ అంబాసిడర్ జీతం చెల్లించడానికి వినియోగించాలని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాల అమలు కోసం నిర్వహిస్తున్న సర్వేలను త్వరగా పూర్తి చేయాలని కోరారు. డిప్యూటీ ఎంపిడిఒ మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి తడిచెత్త, పొడిచెత్త విడివిడిగా గ్రీన్ అంబాసిడర్ల ద్వారా సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ ట్రాన్స్‌ఫారం ఏర్పాటు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని ప్రజలకు కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ఇచ్చిన మాట ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ ఇబ్రహీంపేట మసీదు పక్కన నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫారంను విద్యుత్ శాఖ అధికారి జడరావు ఆధ్వర్యంలో శనివారం అమర్చారు. ఈ సందర్భంగా కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు, కావలి ఎఎంసి డైరెక్టర్, బోగోలు మండల కార్యదర్శి ఎల్.సుధీర్ బాబు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో విద్యుత్ సమస్యను ఎదుర్కొంటున్నారని, సమస్యను కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డికి తెలపడంతో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫారంలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు రఫీ, చింతకాయల జానకి రామయ్య, పేట శ్రీధర్, లైన్‌మెన్ బ్రహ్మయ్య, విద్యుత్ శాఖ సిబ్బంది టిడిపి నాయకులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వంలో యూరియా కొరత



ప్రజాశక్తి-దుత్తలూరు: రాష్ట్రంలో వైసిపి అధికారంలో ఉన్న సమయంలో తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రైతులకు విత్తనం నుండి పంట విక్రయం వరకు సహకారం అందించి రైతులకు వెన్నుదన్నుగా నిలిస్తే, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కనీసం రైతులకు సరిపడా యూరియా కూడా అందించలేకపోతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. ఉదయగిరి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు దుత్తలూరు వైసిపి కేంద్ర కార్యాలయంలో శనివారం దుత్తలూరు మండలం వైసిపి కన్వీనర్ దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల వైసిపి మండల అధ్యక్షులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు యూరియా కోసం, ఎరువుల కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యలను రైతులతో కలిసి అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వైసిపి ఆధ్వర్యంలో 9న రాష్ట్రవ్యాప్తంగా ఆర్‌డిఒలకు వినతిపత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రైతు పోరాటం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసిపి 8 మండల అధ్యక్షులతోపాటు రైతు నాయకులు మండల వైసిపి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'శ్రీ చైతన్య' విద్యార్థులకు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-కావలి : కావలి పాతూరు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, ప్రముఖ మోటివేటర్, 508 పైగా "బాలమిత్ర" కౌన్సెలింగ్ క్లాసులు ఆంధ్ర, తెలంగాణా ఉభయ రాష్ట్రాలలో నిర్వహించిన వారిరెడ్డి అమరేంద్ర శనివారం స్థానిక "ది హ్యాండ్రెడ్ క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ కల్యాణ మండపంలో " బాలమిత్ర " కౌన్సెలింగ్ క్లాస్ నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి, చదవాల్సిన, ఇష్టపడి చదవాలని పిలుపునిచ్చారు. నెగటివ్ థింకింగ్‌ను దూరం చేసి, ఆత్మనూన్యతను పక్కన పెట్టి, పాజిటివ్ థింకింగ్‌ను అలవాటు చేసుకోవాలన్నారు. విద్యార్థులను ఆకట్టుకునేలా కౌన్సెలింగ్ క్లాస్‌ను నిర్వహించారు. ఈ క్లాస్‌కు ఆయన శిష్యురాలు నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ (గ్రూప్ -1 డిప్యూటీ డైరెక్టర్ జి.మాధురి, ఎ.ఎల్.మల్లారెడ్డి తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.వి.ఒకోధర్, యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని నాలుగు మండలాలు ఆత్మకూరు, ఎఎస్‌పేట, చేజర్ల, సంగం మండలాలలో అంగన్‌వాడీ హెల్పర్, కార్యకర్త పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అందరూ 9వ తేదీ, ఉదయం 10 గంటలకు, ఇంటర్వ్యూలకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని, ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో అటెండ్ కాగలరని తెలిపారు. దానికి సంబంధించి 8వ తేదీ సోమవారం ఐసిడిఎస్ ఆఫీస్ ఆత్మకూరులో కాల్ లెటర్స్ ఇస్తామని, సిడిపిఒ పి.సునీలత ప్రకటనలో తెలియజేశారు. కావున అంగన్‌వాడీ పోస్టులకు అప్లై చేసిన వారు ఈ విషయాన్ని గమనించగలరని తెలియజేశారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి కోవూరు : కోవూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇనమడుగు సెక్టార్ నార్త్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషకాహార మాసోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రమీల గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇచ్చే పౌష్టికాహారంతో పాటు గ్రామాల్లో లభించే ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లలో కూడా బలవర్ధకమైన పోషకాలు ఉన్నాయన్నారు. చిరుధాన్యాలైన రాగులు, జొన్నలు, సజ్జలతో పలహారాలు తయారు చేసి చిన్నారులకు అందిస్తే వాటిలో ఉన్న పోషక పదార్థాలు చిన్నారులకు వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తాయన్నారు. ఈ సందర్భంగా తక్కువ ఖర్చుతో చేసే పోషక పదార్థాలపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఉష, లత పాల్గొన్నారు.

రెడ్డయ్య ట్రస్ట్ సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కోవూరు : సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరాలుగా విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ చేస్తున్న కొమారి రెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు సేవలు ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఎంపిటిసి నాగరాజు తెలిపారు. పోతిరెడ్డిపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న 150 మంది విద్యార్థులకు చారిటబుల్ ట్రస్టు ద్వారా బుక్కు, పెన్ను మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్టు నిర్వాహకులు గత సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. స్ఫూర్తిని నిరంతరం కొనసాగించాలన్నారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ కొమారి ప్రసాద్, డైరెక్టర్ శంకర్రావులు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థం ఇటువంటి కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు భాస్కర్ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు రావడం పట్ల ఆయనకు శాలువా, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు జహంగీర్, పేర్ల ఆదినారాయణ, పద్మ తదితరులున్నారు.

బ్రహ్మదేవిలో అన్నదానం

ప్రజాశక్తి-ముత్తుకూరు : మండలంలోని బ్రహ్మదేవి గ్రామపంచాయతీ గమళ్లపాలెం సెంటర్ వద్ద వినాయక చవితి మహోత్సవంలో భాగంగా శనివారం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైసిపి కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి వెంకటసుబ్బయ్య, మాజీ జెడ్‌పిటిసి ప్రసాద్, ఎంపిటిసి హైమావతి, కోఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం, మైనార్టీ నాయకులు షేక్ మస్తాన్ (అగ్ని) గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కోసం సిఐటియు పోరాటం



నూతనంగా ఎన్నికైన కమిటీ

ప్రజాశక్తి-కావలి

అన్ని రంగాలలోని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సిఐటియు అలుపెరుగని పోరాటం చేస్తుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. సిఐటియు 5వ పట్టణ మహాసభ కావలి స్థానిక సిఐటియు కార్యాలయంలో ఎ.జయంతి కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలో ముఖ్య అతిథిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె.రెహనా బేగం మాట్లాడుతూ సిఐటియు యూనియన్ అనేక కార్మిక యూనియన్లకు అండగా నిలిచి కార్మికుల సమస్యలపై పోరాటాలు చేస్తున్నదని సిఐటియు అండతో పోరాటాలు చేసి కార్మికులు ఎన్నో సమస్యలు పరిష్కరించుకున్నారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనేక కార్మిక చట్టాలను మార్పు చేసిందని ఆ చట్టాలను సాధించుకునేందుకు కార్మికులు పోరాటాలు చేస్తున్నారని ఈరోజు అనేక రంగాల కార్మికులు అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికులు స్కూల్ స్వీపర్లు, అవుట్‌సోర్సింగ్ కార్మికులు వారి సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తున్నారని వారి పోరాటాలకు సిఐటియు అండగా నిలుస్తుందని కనీస వేతనాలు అమలు ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించొద్దని కార్మికులు పోరాటాలు చేస్తున్నారని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కార్మికులు ఐక్యంగా పోరాటాలను కొనసాగించాలన్నారు. పోరాటాలు చేసి సమస్యలను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. సిఐటియు మాజీ జిల్లా కార్యదర్శి ఎం.మోహన్ రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం రెండు కార్మికుల సమస్యలను పరిష్కరించడం లేదని కార్మికులు పోరాటాలు చేస్తున్నప్పటికీ సమస్యలు పరిష్కారంలో కాలయాపన చేస్తుందని కార్మికులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. కార్మిక చట్టాలను సవరించి కార్మిక వ్యతిరేక పరిపాలన సాగిస్తున్నదని ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీ కరించి కార్మికులను ఉపాధి దెబ్బతీస్తుందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి ఇది తగదన్నారు. సమస్యల పరిష్కారం కోసం కలసి పోరాడాలనిపిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిఐటియు పట్టణ కార్యదర్శి వై.క్రిష్ణమోహన్, అంగన్‌వాడీ వర్కర్స్ నుండి కె.సుభాషిణి ఆశా వర్కర్స్ నుండి సౌందర్య, స్కూల్ స్వీపర్స్ నుండి పద్మ, ఎస్డబ్ల్యుఎఫ్ నుండి సి.హెచ్. వెంకటేశ్వర్లు, రైల్వే స్వీపర్స్ నుండి రూబెన్, ఇంకా అనేక యూనియన్ల నుండి ఈ మహాసభలో మాట్లాడారు. వీరితోపాటు అనేక రంగాల కార్మికులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకొన్నారు. సిఐటియు పట్టణ అధ్యక్షులుగా పసుపులేటి తిరుపాలు, కార్యదర్శిగా జి.ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షులుగా పి.పెంచలయ్య, జాయింట్ సెక్రెటరీగా గాయత్రి, ట్రెజరర్‌గా రఘు రావమ్మతో పాటు మొత్తం 23 మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



అధ్యక్షులు
పసుపులేటి తిరుపాల్



కార్యదర్శి
జి.ప్రవీణ్‌కుమార్

సచివాలయ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఉదయగిరి

వాలంటీర్ విధులు నిర్వహించడానికి సుముఖంగా లేమని గాంధేయ మార్గంలో నిరసన నల్లబ్యాడ్జీలు ధరించి సచివాలయాల ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ వార్డు సచివాల ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సూచన మేరకు ఈ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. తమ ఆత్మ గౌరవాన్ని పరిరక్షించుకునే విధంగా మండల సచివాలయ ఉద్యోగులు వాలంటీర్ విధులు నిర్వహించడానికి సుముఖంగా లేరని గాంధేయ మార్గంలో నిరసన తెలిపి ఎంపిడిఒ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిఒ కరీముల్లా సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న ఉద్యోగులు

చికెన్ వ్యర్థాల వాహనం పట్టివేత

ప్రజాశక్తి-ముత్తుకూరు : ముత్తుకూరులో చికెన్ వ్యర్థాలు తరలించే వాహనాన్ని శనివారం స్థానికులు పట్టుకున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి కోళ్ల వ్యర్థాలను చేపల చెరువులకు సరఫరా చేయడంపై గ్రామస్తులు నిఘా వేసి పట్టుకున్నారు. విషయాన్ని ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. పోలీస్ శాఖ ఆవాహనాన్ని స్వాధీనం చేసుకుంది. చేపలకు చికెన్ వ్యర్థాలు మేతగా వేయకుండా శాస్త్రీయమైన మేతను ఉపయోగించుకుంటే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని గ్రామస్తులు తెలియజేశారు.

హోరాహోరీగా వేలం నిర్వహణ

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తిమ్మారెడ్డిపల్లి సచివాలయంలో నక్కలగండి రిజర్వాయర్ చిల్లకర్ర వేలంపాట శనివారం నిర్వహించారు. ఇరిగేషన్ ఎఇ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంపాటను ప్రభుత్వం నిర్ణయించిన లక్ష రూపాయలతో ప్రారంభించారు. హోరాహోరీగా జరిగిన ఈ వేలంపాట చివరికి రామాపురం గ్రామానికి చెందిన సంధి రెడ్డి నాగేశ్వరరావు రూ.4లక్షలకు పాట దక్కించుకున్నారు. ఈ సందర్భంగా వేంపాడు గ్రామస్తులు నీటి విడుదలపై వినతిపత్రం అందజేశారు. విరువూరు గ్రామస్తులు మాత్రం రిజర్వాయర్ బౌండరీలు ఖరారు చేసిన తర్వాతే వేలంపాట జరపాలని అభ్యంతరం తెలిపారు. సర్వేనెంబర్ 517, 518 లోని 272 ఎకరాల్లో 100 ఎకరాలు కోర్టు పరిధిలో ఉన్నాయని అధికారులు స్పష్టం చేశారు. కోర్టు పరిధిలో లేని భూమిలోనే చిల్లకర్ర వేలం పాట జరుగుతుందని ఎఇ హామీ ఇచ్చారు.



వేలం జరుగుతున్న దృశ్యం

ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-మర్రిపాడు



స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు తిరుపతయ్య, ధనలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులజీవితాలను తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర వెల కట్టలేనిది. జ్ఞానాన్ని అందించే గొప్ప వ్యక్తులను స్మరించుకోవడానికి ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని, వారితోనే సమాజాభివృద్ధి సాధ్యమన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక గొప్ప ఉపాధ్యాయుడు, భారతరత్న గ్రహీత ప్రతిఒక్కరూ ఉపాధ్యాయుడిని గౌరవించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి మెమోంటోలు అందజేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌సి రాజేంద్రకుమార్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



ప్రజాశక్తి-దుత్తలూరు : స్థానిక ఎంఇఒ కార్యాలయంలో శనివారం ఉత్తమ ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెడ్డుపాడు ఎంపియుపి, ఎంపిపి పాఠశాలలకు చెందిన ప్రతిభావంతమైన ఉపాధ్యాయులు బి.మల్లికార్జున, షేక్ బీబీజాన్‌లను ఎంఇఒ వెంగయ్య సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్న ఉపాధ్యాయులను గుర్తించి, వారికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందజేసి, శాలువాలు కప్పి అభినందించారు. కార్యక్రమంలో హెచ్.ఎం.లు, ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సమాజానికి గురువులు ఆదర్శం

ప్రజాశక్తి-అనంతసాగరం : సమాజంలో ప్రతిఒక్కరికీ గురువులు ఆదర్శమని మండల ప్రజాపరిషత్ అధ్యక్షురాలు పి.సంపూర్ణమ్మ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజా పరిషత్ మందిరంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవం ఎంఇఒలు పద్మనాభం, కాటంరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల ప్రజా అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డులు అందుకున్న 15 మంది ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపాధ్యాయులు భావితరాల పౌరులను తీర్చిదిద్దుతారని ఆయన అన్నారు. అనంతరం 15మంది మండల ఉత్తమ ఉపాధ్యాయులను అతిథులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కాసా వెంకట సుబ్బారెడ్డి, కామిరెడ్డిపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేత సుబ్బారెడ్డి, యూనియన్ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్దేశకులు

ప్రజాశక్తి-కోవూరు : విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అటువంటి వారు పూజ్యనీయులని మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజం అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలంటే చదువే కీలకమని అటువంటి చదువుకు మూలమైన గురువులను ఎవ్వరూ జీవితంలో మర్చిపోరాదన్నారు. దైవం కంటే ముందు గురువుకే ప్రధాన స్థానం అని అటువంటి గురువులు పూజ్యనీయులని తెలియజేశారు. ఎంపిడిఒ శ్రీహరి మాట్లాడుతూ గురువుకు ఉన్న స్థానం ఎవ్వరికీ లేదన్నారు. కార్యక్రమంలో ఎంఇఒలు రహీమ్, వై.చెంచులక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయులు ప్రసంగించారు. ఈ సందర్భంగా మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 18 మందికి శాలువా, పూలమాల మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

సీతారాం ఏచూరికి నివాళులు

ప్రజాశక్తి-కావలి

సిపిఐఎం అఖిలభారత కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా అనేక ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించిన సీతారామ్ ఏచూరి ప్రథమ వర్ధంతిని శనివారం కావలి సిపిఎం కార్యాలయంలో నిర్వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి పి.పెంచలయ్య అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.మోహన్ రావు, ఎస్.కె.రెహనా బేగం పాల్గొని ప్రసంగించారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే ఉద్యమాలకు నాయకత్వం వహించి సిపిఐఎం అఖిలభారత కార్యదర్శిగా పార్లమెంటు సభ్యుడిగా ప్రజాసేవకు తన జీవితాన్ని అంకితం చేశారని, బిజెపి మతోన్మాదానికి వ్యతిరేకంగా దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలను ఏకతాటిపైకి తేవడంలో ముందుండి కృషి చేశారు. యుపిఎ ప్రభుత్వ కాలంలో ఉపాధి హామీ చట్టం సమాచార హక్కు చట్టం లాంటి అనేక చట్టాలు రూపొందించడంలో కీలకమైన పాత్ర పోషించారని తెలిపారు. దేశ సమైక్యత సమగ్రత కోసం పాటు పడ్డారని కొనియాడారు. సోషలిస్టు సమాజ నిర్మాణం కోసం తుదిశ్వాస విడిచేంత వరకు పని చేశారని ఆయన ఆశయాలను ఆదర్శాలను ముందుకు తీసుకుపోయేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.



నివాళులుర్పిస్తున్న సిపిఎం నాయకులు

పలుచోట్ల గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్



ఆత్మకూరులోని ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ పావనికి వినతిపత్రం అందజేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆర్‌డిఒ బి.పావని అధ్యక్షతన గిరిజనుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో గిరిజనుల అవసరాలను వినతుల రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా వినతులు అందజేసిన గిరిజనలు మాట్లాడుతూ తమ అవసరాలను అధికారుల దృష్టికి తీసుకెళుతున్నామని తెలియజేశారు. తమ అవసరాలను అధికారులు వెంటనే స్పందించిపరిష్కరించాలని కోరారు. చేజర్ల మండలం పెరుమాళ్ళపాడు గిరిజనులు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు, ఇళ్లు చాలామందికి లేక వేరే వాళ్ళ ఇళ్లల్లో జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. కొంతమందికి అయితే రేషన్ కార్డులు కూడా లేవని తెలిపారు. శుక్రవారం తమ గ్రామానికి విఆర్‌ఎ వచ్చి ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో గిరిజనలకు ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశారని సమస్యలను విన్నవించుకోవాలని తెలపడంతో శనివారం ఆర్‌డిఒ కార్యాలయం కొచ్చి తమ సమస్యలను ఆర్‌డిఒకు తెలుపుకున్నామన్నారు. ముఖ్యంగా కొంతమందికి రేషన్ కార్డు లేవు అని, అలాగే కొంతమందికి ఇళ్లు, ఇళ్ల స్థలాలు లేవు అని, అధికారులు తమ వినతులు పరిశీలించి తనకు పక్కా గృహాలు, ఇళ్లస్థలాల కేటాయిస్తారని కోరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రజాశక్తి-కోవూరు : తహశీల్దార్ కార్యాలయంలో జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శనివారం గిరిజనుల సమస్యలకు సంబంధించి స్పెషల్ గ్రీవెన్స్‌డే నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గిరిజనుల నుంచి 14 అర్జీలను డిప్యూటీ తహశీల్దార్ బషీర్ స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ఈ అర్జీల్లో 11 అర్జీలు 35 కిలోల బియ్యంకు సంబంధించినవి అని, మిగిలిన 3 అర్జీలు ఇళ్ల స్థలాలు కావాలని అర్జీలు పెట్టుకున్నారన్నారు. వీటిని నిశితంగా పరిశీలన చేపట్టి నివేదికను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.

అర్హులందరికీ పథకాలు అందించాలి

ప్రజాశక్తి-కావలి



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అర్హులైన అందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించాలని కోరుతూ కావలి మండల తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్, కావలి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌లను ప్రజాసత్తా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు పులగర శోభన్ బాబు శనివారం కావలిలోని వారి కార్యాలయాలలో కలిసి వినతిపత్రాలు ఇచ్చి వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా తహశీల్దార్ పి.శ్రావణ్ కుమార్ తో పులగర శోభన్ బాబు మాట్లాడుతూ ఒంటరి మహిళలు, పురుషులకు రేషన్ కార్డులు ఇవ్వాలని ఒంటరి మహిళలకు 35 సంవత్సరాలకే పింఛన్లు ఇవ్వాలన్నారు. 2014లో అప్పటి ముఖ్యమంత్రిగా ఉన్న నారా చంద్రబాబునాయుడు 35 సంవత్సరాలకే పింఛన్లు ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఇళ్ళస్థలాలు, ఇళ్ళు లేని వారికి, గత 70ఏళ్లలో ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు ఇవ్వని వారికి మాత్రమే ఇవ్వాలన్నారు. ఇంటి యజమాని మరణించిన వారికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం, ఆపద్బంధు, హిట్ అండ్ రన్, చంద్రన్న బీమా, ప్రమాద బీమా పథకాలు అందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌తో పులగర మాట్లాడుతూ కావలి పట్టణంలోని అన్ని వార్డులలో మంచినీటి వసతి, విద్యుత్తు, సిసి రోడ్లు నిర్మాణాలు, పుర ప్రజలకు పౌరసేవలు అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ప్రజాసత్తా నాయకులు మూరబోయిన శ్రీరామ చంద్రయ్య, ఎమ్.లక్ష్మీదేవి పాల్గొన్నారు.



బిసి హాస్టళ్ల స్థితిగతులపై సమీక్ష

ప్రజాశక్తి-వింజమూరు

వింజమూరు మండలం తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో బిసి వెల్ఫేర్ హాస్టల్ డిపార్ట్మెంట్ అడ్వైజరీ కమిటీ అధికారులతో ఉదయగిరి ఎంఎల్ఎ కాకర్ల సురేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం లోగల బిసి హాస్టళ్ల స్థితిగతుల గురించి, విద్యార్థులకు ప్రభుత్వం నుండి అందుతున్న సదుపాయాల గురించి, మెరుగైన విద్య, భోజన, వసతి సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వింజమూరు బిసి వెల్ఫేర్ హాస్టల్‌లో చదువుతున్న ఈ ప్రాంత విద్యార్థులు పదవ తరగతిలో 600 మార్కులకు గాను 584 మార్కులను సాధించి జిల్లాలోనే మొదటి ర్యాంకును, ఇంటర్మీడియట్‌లో 1000 మార్కులకుగాను 962 మార్కులను సాధించి జిల్లాలోనే రెండవ ర్యాంకును సాధించారని ఎంఎల్ఎకు అధికారులు తెలియజేశారు.

శ్రీనివాసరావు నేత్రదానం



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం నార్త్ జనతా పేటకు చెందిన చల్లంచర్ల వెంకట శ్రీనివాసరావు (75) వృద్ధాప్యం తో శనివారం మరణించగా ఆయన కోరిక మేరకు కుటుంబసభ్యులు ఆయన నేత్రాలను దానం చేశారు. ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సిబ్బంది సునీల్ సేకరించారు. ఇది కావలి రెడ్‌క్రాస్ ద్వారా జరిగిన 143వ నేత్రదానమని కావలి రెడ్‌క్రాస్ నేత్రదాన విభాగం కన్వీనర్ ఇలింద్ర శ్రీవాణి తెలిపారు.

In The Court of The 3rd Additional Junior Civil Judge. Nellore.

OS NO.1148/2019

Between :
Chavala Sridhar - Plaintiff
Vs
Chavala Venugopal
and 6 others - Difendents
To,
D3) **Vanisri Desu,** W/O **Venugopal,**
D4) **Praveena Bhavanasi,**
D/O **Venugopal,** D3), D4) are R/o Near 1 Town Police Station, Pedda Bazar, Nellore Town, SPSR Nellore (Dt).

3 వ, 4వ ప్రతివాదులకు దావా నోటీసు

ఈ నంబరున వాది ప్రతివాదులగు మీపై ఈ నంబరు దావా దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తే.12-09-2025ది.** కి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ దినం **పగలు 10.30.గం. లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవల్సి ఉన్నది. హాజరు కాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
M. Zakir Hussain,
Advocate of Plaintiff,
Kavali, SPSR Nellore District.

In The Court of The 3rd Additional Junior Civil Judge. Nellore.

I.A.No. 859 / 2019
O.S.No. 1148 / 2019

Between :
Chavala Sridhar - Petitioner / Plaintiff
Vs
Chavala Venugopal
and 6 others - Respondents / Difendents
To,
D3) **Vanisri Desu,** W/O **Venugopal,**
D4) **Praveena Bhavanasi,**
D/O **Venugopal,** D3), D4) are R/o Near 1 Town Police Station, Pedda Bazar, Nellore Town, SPSR Nellore (Dt).

3 వ, 4వ రెస్పాండెంట్స్ / ప్రతివాదులకు దావా నోటీసు

ఈ నంబరున పిటిషనరు / వాది సదరు రెస్పాండెంట్స్ / ప్రతివాదులపై ఈ నంబరు దావా దాఖలు చేయగా, శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం **తే.12-09-2025ది.** కి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ దినం **పగలు 10.30.గం. లకు** శ్రీ కోర్టు వారి ఎదుట మీరు హాజరై, అక్షేపణలు తెలుపు కొనవల్సి ఉన్నది. హాజరు కాని యెడల మీ పరోక్షమందు ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
M. Zakir Hussain,
Advocate of petitioner / Plaintiff
Kavali, SPSR Nellore District.

నమస్తే కార్యక్రమంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



చెత్త, ఇతర కుప్పల్లో దొరికే ప్లాస్టిక్, ఐరన్ వంటి వాటిని ఏరుకునే కార్మికులకు లబ్ధి చేకూర్చేందుకు ప్రవేశపెట్టిన నమస్తే (నేషనల్ యాక్షన్ సర్ మెకానైజ్డ్ శానిటేషన్ ఎకో సిస్టం) కార్యక్రమంపై అవగాహన పెంపొందించుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మున్సిపాలిటీ ప్రాంగణంలో కేంద్రం ప్రభుత్వం అమలు పరుస్తున్న 'నమస్తే' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 100మంది పారిశుధ్య కార్మికులు, ఎస్‌హెచ్‌జి ఆర్‌పిలు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్ మాట్లాడుతూ నమస్తే టీమ్‌ను కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా అమలు పరుస్తూ మున్సిపాలిటీలో తమను భాగస్వాములను చేసి ఆత్మకూరు అర్బన్ పరిధిలోని కొందరు కార్మికులు చెత్త, ఇతర కుప్పల్లో దొరికే ప్లాస్టిక్ ఐరన్ వంటి వాటిని ఏరుకొని స్క్రాప్ షాపులకు విక్రయించి జీవనం సాగిస్తుంటారని, అటువంటి వారికి యాంత్రిక పద్ధతులపై శిక్షణ ఇచ్చి వారికి మెరుగైన జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని వివరించారు. కార్యక్రమంలో షేక్ సర్దార్ వైస్ ప్రెసిడెంట్ అధ్యక్షతన నమస్తే అవగహన కార్యక్రమంను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ పరిధిలో చెత్త ఏరుకొనే వారికి డంపింగ్ యార్డ్‌లో పని చేసేవారికి శానిటరీ వర్కర్స్‌కు చిక్కు వెంట్రుకలు సేకరించేవారికి నమస్తే పథకంపై నవజీవన్ స్వచ్ఛంద సంస్థ (ఆర్ ఒ) స్టేట్ సి ఒ ఆర్డనేటర్ మారుతి ప్రసాద్, నమస్తే పథకం ఆత్మకూరు నవజీవన్ స్వచంద సంస్థ కోఆర్డినేటర్ వాగాల శ్రీహరి, పి.కృష్ణపై కార్యక్రమంలో పొందే ఉచిత పథకాలు గురించి వివరించారు. ఈ పథకంలో ప్రతిఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకొని కేంద్రం ప్రభుత్వం ద్వారా నమస్తే ప్రోగ్రామ్‌లో వచ్చే ఆరోగ్య భీమా (ఆయుష్మాన్ భారత్) పథకం రూ.5లక్షలు పిల్లలకు స్కాలర్షిప్, పొదుపు గ్రూప్‌లకు బ్యాంకు రుణాలు పిఎంఎస్‌యువై పథకం ద్వారా వాహన సదుపాయలు వీటియందు సబ్సిడీలు గురించి తెలియజేసారు. వీటితో పాటు పిపిఇ కిట్స్ ఇఎస్‌హెచ్‌ఆర్‌ఎం కార్డు ద్వారా 60 సంవత్సరాలు పైబడిన వారికీ పెన్షన్ వివరాలు తెలియజేశారు. నమస్తే పథకం గురించి నమస్తే పథకంలో నమోదుకు వేస్ట్ పికర్స్ అందరు విధిగా ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు ఏదోఒక మొబైల్ నెంబర్ లింక్ కలిగి ఉండాలని, ఏదో ఒక బ్యాంకు అకౌంట్ కలిగి ఉన్నవారు మాత్రమే అర్హులు అని తెలియజేశారు. నమస్తే పథకం పారిశుధ్య కార్మికులు అందరూ తమ పేర్లు నమోదు చేసుకొని తమ చుట్టూ పక్కల పారిశుధ్య కార్మికులు తెలియజేసి వారిని విధిగా నమోదు చేయించాలన్నారు. ఈ పథకంలో మొబైల్ లింక్‌లో సమస్యలు ఉన్నా బ్యాంకు అకౌంట్ లేక పోయిన ఏదైనా సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామని తెలియజేస్తూ ఈ పథకం ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకొగలరని తెలియజేశారు. ఆత్మకూరు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శిరీష, ఎఇలు సచివాలయ అడ్మిన్‌లు, మేస్త్రి శ్రీను, ఆత్మకూరు నమస్తే ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ నాయబ్ రసూల్ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేశారు.

ఏకలవ్య కాలనీని గ్రామకంఠం కిందకు మార్చాలి

ప్రజాశక్తి-బిట్రగుంట



బోగోలు మండలం కప్పరాలతిప్ప ఏకలవ్య కాలనీని గ్రామకంఠం కిందకు మార్చాలని ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కావాటి శ్రీనివాసులు పేర్కొన్నారు. కావలి ఆర్‌డిఒ కార్యాలయంలో శనివారం షెడ్యూలు తెగల భూ సమస్యలపై అర్జీల స్వీకరణ కార్యక్రమంలో ఏకలవ్య కాలనీ గ్రామ సమస్యపై కావాటి శ్రీనివాసులు, గ్రామస్తులు కావలి ఆర్‌డిఒకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండల ప్రధాన కార్యాలయాలకు కూతవేటు దూరంలో సర్వే నెంబర్ 571లో షెడ్యూల్ తెగల వారి కోసం రెవెన్యూ వారు 40 సంవత్సరాల క్రితం భూమిని కేటాయించి, లే అవుట్‌ను వేసి వారికి పట్టాలు ఇచ్చిందని, కాలనీలను ప్రభుత్వమే అనుమతి ఇచ్చి అన్ని వసతులు కల్పించిందని తెలిపారు. వసతులు కనిపించిన ఇప్పటికీ తమ గ్రామం డొంకపాలెం బోకు కింద చూపిస్తుందని, ప్రభుత్వ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని గ్రామకంఠం కింద మార్చాలని గ్రామస్తులు కోరుతున్నారన్నారు. కార్యక్రమంలో పి.అనిత, పి.రాజేష్, విజయ్‌కుమార్, కుమారి, శ్రీకాంత్, ధనమ్మ పాల్గొన్నారు.